తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
10 మార్చి 2026





# తాండూరు పట్టణ అభివృద్ధికి సమిష్టి కృషి

## పార్టీలకతీతంగా ప్రగతి బాటలో పట్టణం : ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### 19వ వార్డు సమస్యలపై దశలవారీ పరిష్కార హామీ

**తాండూరు, మార్చి 9 (జనం సాక్షి):**
తాండూరు పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని, పార్టీలకతీతంగా అన్ని వార్డులను ప్రగతి బాటలో నడిపించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలన్నారు. అన్ని వార్డుల సమస్యలను పక్కనపెట్టి ప్రగతి బాటలో నడవాలని సూచించారు. మొత్తం 13 అంశాలతో ప్రారంభమైన సమావేశంలో అన్ని అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని, అధికారులు కౌన్సిలర్లకు అందుబాటులో ఉండి సమస్యలు త్వరగా పరిష్కరించాలని సూచించారు.

**మహిళా దినోత్సవం ఘనంగా**

మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, మాజీ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింహులు, మహిళ కౌన్సిలర్లు, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.

### 19వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు



19వ వార్డు కౌన్సిలర్ జంటుపల్లి వెంకట్ మాట్లాడుతూ సీతారాంపేట్, చెన్మిల్లా గార్డెన్, విశ్వంభర కాలనీ, సాయి నగర్, బృందావన కాలనీ, అల్ కరీం కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వార్డు అభివృద్ధికి మాత్రమే ఖర్చు చేయాలని, స్మశాన వాటికల్లో బోర్లు, హై-మస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. బృందావన కాలనీలో డ్రైనేజీ సమస్య, స్మశాన వాటిక ముందు పెద్ద నాలా వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని, వీధి దీపాలు సరిచేయాలని, సేనిగేష్ పూర్ రోడ్డులో ఈద్గా వద్ద విద్యుత్ లోటుకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. రక్షిత తాగునీరు అందించాలని, విశ్వంభర కాలనీ పార్కు అభివృద్ధి, సీతారాంపేట్ అంగన్‌వాడీ భవన సమస్య పరిష్కారం, అంబేద్కర్ చౌక్ వద్ద విగ్రహ పునఃనిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.
ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ స్పందిస్తూ వార్డులోని సమస్యలను గుర్తించామని, నిధుల లభ్యతను బట్టి దశలవారీగా అన్ని పనులను పూర్తి చేస్తామని సభలో హామీ ఇచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు, పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన

# ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**పెద్దేముల్ మార్చి 09(జనంసాక్షి) :** పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన 67,కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా తాండూర్ శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి హాజరై,వారి చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు పెళ్ళికి వరంగా మారిందన్నారు.దేశంలోనే ఈ పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం దేయమని అన్నారు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని కొని ఆడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య,వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, పెద్దేముల్ సర్పంచ్ డివై చిన్న నర్సిములు, తింసాన్ పల్లి సర్పంచ్ గుడిసె.చంద్రకళ శ్రీనివాస్. సర్పంచ్‌లు సునీత, నాగిరెడ్డి, సుమిత్రా రాథోడ్, సురేష్, వెంకట్, నారాయణ గౌడ్. టిపిసిసి రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రియాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు శోభారాణి. ఏ బ్లాక్ అధ్యక్షుడు లంక నర్సింలు, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుద్రారం మహిపాల్ రెడ్డి, నల్ల ఎల్లారెడ్డి, కందనెల్లి కిరణ్, డివై నర్సిములు, ఆనందం చారి, గోపాల్పూర్ ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి, తింసాన్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎండి.అనీఫ్, బుద్ధారం నాగేష్, ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్. ఎంపీడీవో రతన్ సింగ్, ఆర్ఐ రిచర్డ్ సైమన్, సీనియర్ అసిస్టెంట్ అవినాష్. సర్పంచులు, జిపిఓలు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు పాల్గొన్నారు

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ఐలు

**హయత్‌నగర్, మార్చి 09 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఓ నిందితుడికి 41 నోటీసులు ఇచ్చేందుకు ఎస్ఐలు బాబునాయక్, ప్రమోద్ ఫిర్యాదు దారుడి నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో లంచం తీసుకుంటున్న ఎస్ఐ లను ఏసీబీ హైదరాబాద్ రేంజ్ 2 డి.ఎస్.పి గంగసాని శ్రీధర్ బృందం ఆధ్వర్యంలో సైబర్ స్టేషన్ లో సోదాలు నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని, ఏసీ బి డి.ఎస్.పి శ్రీధర్ తెలిపారు.

### నవాబుపేట్ అభివృద్ధికి

# మంత్రి శ్రీధర్ బాబుకు భీమ్ భరత్ వినతి

- నిధుల కేటాయింపుకు సానుకూల స్పందన.. కలెక్టర్‌కు సూచన
- గ్రామ పంచాయతీల పనులకు ప్రాధాన్యత ఇస్తాం



**నవాబుపేట్, మార్చి 9 (జనం సాక్షి):** చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి నవాబుపేట్ మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి పనుల కోసం నిధుల కేటాయింపు కోరుతూ వినతిపత్రం అందజే శారు. మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి, సంబంధిత జిల్లా కలెక్టర్‌కు తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవా లని సూచనలు జారీ చేశారు. నవాబుపేట్ మండలంలోని గ్రామాల అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. భీమ్ భరత్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పథకాలను గ్రామాల వరకు తీసుకెళ్లడంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నవాబుపేట్ మండల అధ్యక్షులు వెంకటయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటరెడ్డి, నవాబుపేట్ సర్పంచ్ నరసింహ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి, పులుమామిడి సర్పంచ్ దాన నర్సింహులు, నరేగూడ సర్పంచ్ దశరథ్, చించల్‌పేట్ సర్పంచ్ అనంతరాములు, యావాపూర్ సర్పంచ్ మంగళిశివ నీలలక్ష్మణ్, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ అనంతగిరిపల్లి ప్రభాకర్, గంగ్యాడ సర్పంచ్ దోసాడ మల్లేష్, పూలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్, అమీర్ ఖాన్, మిరాజ్, పాండు రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి
- మహిళలు మానసికంగా ధృఢంగా ఉండాలి




**మేడ్చల్, మార్చి 9 (జనంసాక్షి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మహిళా సిబ్బంది పలు ఆటపోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి రెవెన్యూ అధికారి చంద్రావతితో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సతీమణి డాక్టర్ రాధ మను చౌదరి హాజరై మాట్లాడారు. అమ్మాయి చదువుకుంటే మంచి సమాజం ఏర్పడుతుందని పేర్కొంటూ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు మానసికంగా ధృఢంగా ఉండాలని, సమాజంలో అన్ని రంగాల్లో పురుషులకంటే ముందుండే సామర్థ్యం మహిళలకు ఉందని వక్తలు పేర్కొన్నారు. ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, జిల్లా షెడ్యూల్డ్ కాస్ట్ అభివృద్ధి అధికారి వినోద్, డీఆర్‌డీఓ సాంబశివరావు, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి సుగుణాబాయి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అజేయలక్ష్మి, మేడ్చల్ డిపో ఏఈ స్నేహలత, టీఎన్‌జీఓ జనరల్ సెక్రటరీ కురు మూర్తి, జాయింట్ సెక్రటరీ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.
అనంతరం మహిళా వ్యాపారవేత్తలు, మహిళా సంఘాల ప్రతినిధులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మానించారు. చెస్, క్యారం, లెమన్ అండ్ స్పూన్, స్పీడ్ వాకింగ్, రన్నింగ్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్ వంటి ఆటల పోటీల్లో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, సమాజంలో సమాన స్థానం సాధించాలని అందరూ ఆకాంక్షించారు.

## 90 రోజుల ప్రణాళికను పకడిబందుగా నిర్వహించుకుందాం

- రాజకీయాలకతీతంగా వార్డు సభ్యులు గ్రామ పెద్దలు సహకారం చేయాలి
- వెల్చల్ సర్పంచ్ కావలి శ్రీనివాస్



**మోమిన్ పేట మార్చి 9 (జనంసాక్షి) :** ప్రభుత్వం చేపట్టిన 90 రోజుల ప్రణాళికను వార్డు సభ్యులు గ్రామ పెద్దలు రాజకీయాలకతీతంగా పకడ్బందీగా చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెల్చల్ గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్ పేర్కొన్నారు సోమవారం గ్రామంలోని వాడవాడలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామ ప్రజలు సహకరిస్తే గ్రామం ఆదర్శ గ్రామంగా తయారవుతుందని ఆయన అన్నారు మోమిన్ పేట మండలంలోని వెల్చాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పార్టీ ఆదర్శ గ్రామంగా తయారు చేసే విధంగా చర్యలు తీసుకుం టామన్నారు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రతాప్ కుమార్ సహకారం తో గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి కారోబార్ మంగలి నరసింహులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పాత విధానంలోనే డిగ్రీ లెక్చరర్ పరీక్ష నిర్వహించాలి

**డిగ్రీ లెక్చరర్ అభ్యర్థుల సంఘం నిరుద్యోగ జేఏసీ నాయకురాలు అస్మా**



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** డిగ్రీ లెక్చరర్ నియామక పరీక్షలను గతంలో ఉన్న విధానంలోనే నిర్వహించాలని డిగ్రీ లెక్చరర్ అభ్యర్థుల సంఘం నిరుద్యోగ జేఏసీ నాయకురాలు అస్మా తెలిపారు. నెట్, సెట్ అర్హతలు కలిగిన అభ్యర్థులకు పరీక్ష రాసే అవకాశం కల్పించాలని ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవో నెం.4ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెం.4 కారణంగా నెట్, సెట్ అర్హతలు కలిగిన అనేక మంది అభ్యర్థులు పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డిమాండ్లపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలను సందర్శిస్తూ విద్యార్థులు, నిరుద్యోగులను ఏకతాటిపైకి తీసుకురానున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ నాయకుడు ఉదయ్ కుమార్, నిరుద్యోగ జేఏసీ నాయకుడు మూతిలాల్ పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఫరూఖ్ నగర్ (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధి లోని దూసకల్ గ్రామంలో జీవిత భీమా సంస్థ ఎల్ఐసి ఆధ్వర్యంలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎల్ ఐ సి ఏజెంట్లు నరేష్, నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో గల మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. మహిళలకు భద్రత, ఎంపవర్‌మెంట్‌పై చట్టపరమైన అవగాహన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు..సామాజిక సేవలో భాగంగా భారతీ య జీవిత భీమా సంస్థ విద్యార్థులకు స్కాలర్షిప్ వంటి ఎన్నో వినూత్నమైన సేవలు చేస్తుందని అన్నారు. అంతేకాకుండా మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి అభివృద్ధికి ఎల్ఐసి కట్టుబడి ఉందని తెలిపారు. మహిళా దినోత్సవం రోజుననే కాకుండా ప్రతిరోజు మహిళలు గౌరవించబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్ పి శ్వేతా, ఏఎన్ఎమ్ గౌసియా బేగం,, జ్యోతి, మౌనిక పాల్గొన్నారు.

# కాచిగూడ - యశ్వంతపూర్ వందే భారత్ రైలు సమయాల్లో మార్పులు

- ప్రయాణికుల రద్దీ దృష్ట్యా కోచ్‌ల సంఖ్య పెంపు
- కాచిగూడ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు వేగం




**కాచిగూడ, మార్చి 9 (జనంసాక్షి):** ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించే దిశగా కాచిగూడ – యశ్వంతపూర్ మధ్య నడుస్తున్న వందే భారత్ వేగవంతమైన రైలు సేవల సమయాల్లో మార్పులు చేపట్టినట్లు రైల్వే శాఖ ప్రకటించింది. కొత్త సమయాలు ఈ నెల 15వ తేదీ నుండి అమలులోకి రానున్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రైలులో కోచ్‌ల సంఖ్యను కూడా పెంచాలని రైల్వే శాఖ నిర్ణయించింది. దీంతో ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించడంతో పాటు రద్దీని తగ్గించగలమని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ -- బెంగళూరు మధ్య ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు మరియు వ్యాపారవేత్తలకు ఈ మార్పులు ఉపయోగకరంగా ఉంటాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు. వేగవంతమైన సేవలు, ఆధునిక సౌకర్యాలతో ఇప్పటికే ప్రయాణికుల ఆదరణ పొందుతున్న ఈ రైలు సేవకు భారీగా డిమాండ్ ఉండటంతో కోచ్‌ల సంఖ్య పెంపు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కొత్త సమయాలతో ప్రయాణికుల ప్రయాణం మరింత సులభంగా మారనుంది. ఇదిలా ఉండగా, కాచిగూడ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. స్టేషన్‌లో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని కొత్త ప్లాట్‌ఫాంల నిర్మాణంతో పాటు స్టేషన్ ఆధునికీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ప్రణాళికలు రూపొంది స్తున్నారు. ప్రయాణికులకు మరింత సౌకర్యవం తమైన సేవలు అందించేందుకు స్టేషన్‌లో ఆధునిక సదుపాయాలు, మెరుగైన ప్రయాణికుల వేచిచోట్ల నిర్మాణం, భద్రతా వ్యవస్థల బలోపేతం వంటి పనులు కూడా చేపట్టనున్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తరువాత కాచిగూడ రైల్వే స్టేషన్ మరింత ఆధునికంగా మారి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే ప్రధాన రైల్వే కేంద్రంగా అభివృద్ధి చెందనుందని రైల్వే అధికారులు తెలిపారు.

## ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**కేశంపేట,మార్చ్ 9 (జనంసాక్షి):** ఆరోగ్య తెలంగాణే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యాన్ని అందిస్తారన్నారు. 30 పడకల ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ విజయలక్ష్మి, తహసిల్దార్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ నికిత, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ , సర్పంచులు బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్, లంకాల సురేష్ రెడ్డి , ఎదిరే నాగేశ్వర్, కొట్టం నరేందర్ రెడ్డి , మామిడిపల్లి భాస్కర్, పల్లెమోని సువర్ణ నర్సింలు, శ్యామల అఖిల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, నాయకులు బీస కరుణాకర్ రెడ్డి , యెన్నం శ్రీధర్ రెడ్డి, వై. గిరి యాదవ్, పురుషోత్తం రెడ్డి, రావుల పెంటయ్య , కోడూరు రాములు, యారం భాస్కర్ రెడ్డి, బండెల రాజేందర్ రెడ్డి, యం డి ఇబ్రహీం, యస్ రూప్లా నాయక్, కె. భాస్కర్ నాయక్, వి. హనుమంతు నాయక్, త్రిప్పిశెట్టి సుదర్శన్ , వి. కిషన్ నాయక్ , కర్రెడ్ల నరసింహారెడ్డి , గుండె గళ్ళ అంజయ్య,తైద పర్వతాలు, అమేర్, గ్యార సురేష్, పంది లింగం, గోపని భీమయ్య , నాగిళ్ల భాస్కర్ , చేవెళ్ల మహేష్, నరసింహ, సోప్పురి జంగయ్య, మధు, శ్రీకాంత్ రెడ్డి, బాలాజీ, అఖిల్, ముత్యాల్ , ఎంపీహెచ్ఈఓ లు శ్రీనివాస్, సదానందం పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మహిళ మృతి



**యాలాల మార్చి 9 (జనంసాక్షి) :** యాలాల మండలం రాస్నం గ్రామంలో ఆదివారం రోజు సాయంత్రం సుమారు 7:30 గంటల సమయంలో మక్త శశికళ భర్త మంజునాథ్ వయసు 34 సంవత్సరాలు గల మహిళ రాస్నం గ్రామంలో వారు నూతనంగా నిర్మించుకుంటున్న కొత్త ఇంటి వద్ద గోడలకు డ్రమ్ములలో నిలువ ఉంచిన నీటిని సింగల్ ఫేస్ మోటార్ బిగించి నీళ్లను పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి మరణించినదని మృతురాలి భర్త మంజునాథ్ పోలీస్ స్టేషనలో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యాలాల్ ఎస్సై విట్టల్ తెలిపినారు. విద్యుత్ సంబంధిత పనులలో ప్రజలు జాగ్రత్తలు వహించాలని ఎస్ఐ సూచించారు.

## ఉప్పల్ కేకేఆర్ గార్డెన్స్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్, మార్చి 09 (జనంసాక్షి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ డివిజన్ పరిధిలోని కేకేఆర్ గార్డెన్స్‌లో క్రైస్తవ జాతీయ మండలి తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలను క్రైస్తవ జాతీయ మండలి మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రసన్న బోల్డ్ మరియు ఫిలిప్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ ఆర్థిక సంస్థ చైర్మన్ దీపక్ జాన్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజితా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక , రాజకీయ రంగాలలో సాధించిన విజయాలను గుర్తించి గౌరవించడానికి జరుపుకునే ప్రత్యేక రోజు అని తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళలకు సమాన హక్కులు మరియు అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రంగంలోనూ ముందుకు వస్తూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని, మహిళా సాధికారత ద్వారానే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిలిప్స్, బిషప్ సంధ్య ఆనంద్, గణమ్మ, దయానంద్, ఇమాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు. క్రైస్తవ జాతీయ మండలి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ పాఠశాల వాలంటరీ టీచర్లకు జీతం అందిస్తున్న కొండకళ్ళ రామకృష్ణ రెడ్డి



**రాజేంద్రనగర్,(జనంసాక్షి):** సైబరాబాద్ సిఎంసీ పరిధిలోని మణికొండ డివిజన్ నెక్నాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సేవలం దిస్తున్న వాలంటరీ టీచర్లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండకళ్ళ రామకృష్ణ రెడ్డి తన స్వంత ఖర్చులతో ప్రతినెల జీతం అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో వాలంటరీ టీచర్లు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. వారి సేవలను ప్రోత్సహించడానికి తాను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జీతాలను భరిస్తున్నానని పేర్కొన్నారు. విద్య ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రామకృష్ణ రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని ఆయన తెలిపారు.

# ప్రపంచశాంతి, హక్కుల కొరకు సంఘటితంగా ఉద్యమించాలి

- పిఓడబ్ల్యూ(విముక్తి), ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభలో పిలుపు
- మహ్మద్ పుతిలీ బీ, యమునా గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం

**జవహర్ నగర్ మార్చి 9 (జనంసాక్షి) :** ఇరాన్ పై అమెరికా ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులకు మరియు మధ్య భారతదేశంలో ఆపరేషన్ ఖగార్ పేరుతో ఆదివాసి మహిళల జీవితాలను బుగ్గిపాలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మరియు ఆదిపత్య సామ్రాజ్యవాద విస్తరణ దురాక్రమణకు వ్యతిరేకంగా శ్రామిక మహిళా హక్కుల సంఘటితంగా సందేశ దినంగా ఉద్యమించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ(విముక్తి)) రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ పెర్క సునీత, జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ పాషామియా పిలుపునిచ్చారు. సోమవారం రోజున, కాప్రా, జవహర్ నగర్ చెన్నాపూర్, దేవేందర్ నగర్ లో యమునా గౌడ్, మహ్మద్ పుతిలీ బీ అధ్యక్షతన మార్చి-8, 116 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభను నిర్వహించారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా అంతర్జాతీయ సమాజం, దేశాలు ప్రపంచ శాంతి కొరకుపాటుపడాలని ముస్లిం కమిటి కార్యదర్శి టి.కాలేషా విజ్ఞప్తి చేశారు. ప్రపంచ ఆదిపత్యం కొరకు అమేరికా పెద్దన్నగా, పోలీసుగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, స్త్రీల అభివృద్ధి చదువులోనే ఉన్నదని బావించి సావిత్రి బాయ్ పూలే, షేక్ ఫాతిమా, సాంఘీక సంస్కర్తల ఆదర్శాల స్పూర్తితో కొనసాగాలని దక్షిణ భారతదేశ సమాఖ్య మహ్మద్ రషీద్ ద్రావీడ గుర్తు తెలియని చేశారు. కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు లేని మనిషిని మనిషిగా చూసే ప్రేమించే సమాజం, శాంతి కొరకు ఉద్యమించాలని, అందుకు బ్రాహ్మణీయ బావజాల సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని ఆడజన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు ధనలక్ష్మి కోరారు. అన్నిరకాల వివక్షత, పురుషాధిక్యత, వర్గ దోపిడీ పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా ప్రపంచంలోని శ్రామిక మహిళలు తమ హక్కుల సంఘటిత సందేశ దినంగా గొంతెత్తి నినదించే రోజే శ్రామిక మహిళా దినోత్సవం అని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ) జాతీయ కన్వీనర్ షేక్ షావలి పేర్కొన్నారు. అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ కలిగిన భారత్ లాంటి దేశాలలో నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే స్త్రీలకు సంపూర్ణ విముక్తని స్పష్టం చేశారు. స్త్రీ పురుష సమానత్వం, సమాన పనికి సమావేతనం నేటికి అందని ద్రాక్షపండని తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక తుమ్మరాణి అన్నారు. గత సం



వత్సన్నర కాలంగా మధ్య భారతదేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయలు, పర్యావరణ పరిరక్షులైన ప్రకృతి బిడ్డల మహిళల జీవీతాలను బుగ్గిపాలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ, చట్టబద్ధమైన విధానాలను అనుసరించాలని తెలంగాణ ఉద్యమ కారిణి పోత సునీత సూచించారు. అనంతరం పశ్చిమాసియా దేశాలలో ఆయిల్ నిల్వల దోపిడీకి అమెరికా, ఇజ్రాయెల్ చేపట్టిన యుద్ధాన్ని వెంటనే ఆపాలని పిఓడబ్ల్యూ(విముక్తి) రాష్ట్ర నాయకురాలు నిర్మల్ కళక్క డిమాండ్ చేశారు. ఈపై కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనారిటీ మథీన్, బహుజన రక్షణ సమితి మహ్మద్ జావేద్, టివిఐకె మబ్బు బాలు, ముస్లిం కమిటి సైయద్, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డిపల్లిలో ఘనంగాబీరప్ప మల్లన్న జాతర



**నవాబుపేట్ (జనంసాక్షి):** నవాబు పేట్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గ్రామపెద్దల ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి మల్లన్న, బీరప్ప జాతర గ్రామమంతా నిర్వహిస్తూఅంగరంగ వైభవంగా ప్రతి కుటుంబంలో బంధుమిత్రులతో గ్రామం అంతా ప్రతి ఇంటి నుండిబోనాల కురిచి బీరప్ప మల్లన్న స్వాముల వరకు మొక్కలు తెచ్చుకున్నారు. కురువ గొల్లవారు ప్రతి ఇంటి నుండి గొర్రెను బీరప్పలకు స్వాములవారితో మొక్కులు తీసుకున్నారు. ప్రతి సంవత్సరం మల్లన్న బీరప్ప ఆశీర్వాదంతో గ్రామమంతా మొక్కులను తో నిండిపోయినారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి కులమతలను పక్కనపెట్టి అందరూ ఏకతటి పైన ముకుల్ తెచ్చుకున్నారు. పోతురాజుల విన్యాసాలు డప్పుల దరువులు ఆడుకుంటూ పాడుకుంటూ గ్రామం నుండి కిలోమీటర్ దూరం వరకు బోనాలు తీసుకుంటూ బీరప్ప గుడి వద్దకు చేరుకున్నారు. ఒగ్గు కథలు చెప్పుకుంటూ గొల్ల బీర్ల వాళ్ళు గిల్లం పళ్లెంతో డోలు చప్పుడు చేసుకుంటూ పోతురాజుల విన్యాసాలు ప్రజలను ఆకర్షించాయి. గత రెండు గ్రామంలోని ప్రతివారు పంట పొలాలను పక్కనపెట్టి గ్రామమంతా ఆడుకుంటూ పాడుకుంటూ. ప్రతి కుటుంబంలో తోటి బంధువులు ఆత్మ బంధువులు స్నేహితులు కలిసి బీరప్ప మల్లన్న జాతరను ఘనంగా జరుపుకున్నారు. రెండు రోజులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగడానికి నీళ్లు తినడానికి అన్నదానం ఏర్పాట్లు గ్రామం పెద్దల ఆధ్వర్యంలో అందరి సమక్షంలో ఈ జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ఎలాంటి సమస్యలు ఇబ్బందులు లేకుండా గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎలాంటి గొడవలు జరగకుండా నవాబు పెట్ ఎస్సైపుండ్లిక్ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి మల్లన్న బీరప్ప జాతరను దిగ్విజయం చేయగలరని ఎస్సై తెలిపారు. ఈ జాతర కార్యక్రమంలో గ్రామస్థానికసర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, డైరెక్టర్లు, వివిధ పార్టీ నాయకులు, గ్రామం పెద్దలు, యువజన సంఘాల నాయకులు డ్వాక్రాస్ సంఘాలు అమ్మలు అక్కలు గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పదవ వార్షికోత్సవం

కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణం



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామ శివారులోని కాకరవాని ప్రాజెక్టు సమీపంలో నిర్వాహకులు పుట్కా అనంతయ్య వ్యవసాయ పొలంలో ప్రతిష్టించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పదవ వార్షికోత్సవము సోమవారం ఘనంగా జరిగింది.వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా స్వామివారి కల్యాణ మహోత్సవము కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ,నవగ్రహాల పూజ,గంగాజలం,పంచామృత అభిషేక కార్యక్రమము నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశారు.ఈ కార్యక్రమంలో పురోహితులు శ్రీనివాసచారి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గండిపేట్ ఎంఈఓగా నిరంజన్కు శుభాకాంక్షలు

శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు శ్రావణ్ కుమార్



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** గండిపేట్ మండల విద్యాధికారిగా మణికొండ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.నిరంజన్ నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జి.శ్రావణ్ కుమార్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం లో నిరంజన్ ఎంతో అనుభవం కలిగిన వ్యక్తి అని, మణికొండ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ విద్యార్థుల అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. అదే విధంగా గండిపేట్ మండల విద్యా అభివృద్ధికి ఆయన నాయకత్వంలో మరింత పురోగతి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన నిరంజన్ విజయవంతంగా విధులు నిర్వహించి మండలంలోని పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని శ్రావణ్ కుమార్ ఆకాంక్షించారు.

## డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్స్ వంటి వాటికి దూరంగా ఉండాలి

- చిక్కడపల్లి ఎస్ఐ అబిలాష్.
- భగత్ సింగ్ ఆశయ సాధనకై విద్యార్థి యువత ముందుండాలి
- ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. శ్రీనివాస్





**ముషీరాబాద్, మార్చ్ 09 (జనంసాక్షి):** యువత డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్స్ వంటి వాటికి అలవాటు పడి వారి జీవితాలని నాశనం చేసుకుంటున్నారనీ, అలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలినీ చిక్కడపల్లి ఎస్ఐ అబిలాష్ సూచించారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ హైదరాబాద్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షాహిద్ భగత్ సింగ్ యువజన ఉత్సవాల సందర్భంగా బాగ్లింగంపల్లి సరోజినీ గ్రౌండ్ లో కబడ్డీ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిక్కడపల్లి ఎస్సై అభిలాష్, ఎస్ ఎఫ్ ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎం శ్రీనివాస్ లు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటే క్రీడలు ఆడాలని పిలుపునిచ్చారు. క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా బలంగా తయారవుతారన్నారు. భగత్ సింగ్ అతిచిన్న వయసులోనే ఉరి కంభం ఎక్కిన వ్యక్తి, దేశం కోసం, స్వతంత్ర సాధన కోసం పోరాడిన వ్యక్తి భగత్ సింగ్ అంటేనే యూత్ కి ఐకాన్ అని ఆయన వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ హైదరాబాద్ కమిటీలు ఇలాంటి బహుముక కార్యక్రమలు నిర్వహించడం అభినదనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు అశోక్ రెడ్డి,లెనిన్, డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జావీద్ నాయకులు రాజయ్య, నాగేందర్, రజనీకాంత్, ప్రవీణ్,అశ్వక్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోహెడలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆదివారం సెలవుదినం కావడంతో ఈ కార్యక్రమాన్ని సోమవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మీలా విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, రాధా మాధవి లను ఉపాధ్యాయ బృందం శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించింది. పాఠశాల విద్యార్థులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని చప్పట్లతో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా అభినందించారు. విద్యార్థుల గట్టిగా వినిపించిన చప్పట్లతో పాఠశాల ప్రాంగణం మారుమోగి ఈ కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా మీలా విజయకుమార్ మాట్లాడుతూ, మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి, దేశానికి వెలుగులని కొనియాడారు. మహిళల ధైర్యం, సహనం, ఓపిక, సేవాభావం మరియు మంచితనం సమాజ నిర్మాణానికి మూలస్థంభమని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం మన భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయం అని, మహిళల కృషి ప్రతి రంగంలోనూ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తిరుపతి బాయ్ మాట్లాడుతూ, మహిళలను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని, కుటుంబం నుండి దేశం వరకు మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ బృందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ , గోపాల్ రెడ్డి , కొండయ్య , గణేష్ , అమర్ సింగ్ , బన్సీలాల్ , చంద్రమోహన్ , వెంకటేశ్వర్లు , యాదయ్య , అక్బర్ పాల్గొన్నారు.



## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు చాలా ముఖ్యం



**చేవెళ్ల, మార్చి 09 (జనంసాక్షి):** విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు చాలా ముఖ్యమని కౌన్సిలర్ దావల్గారి గోపాల్ రెడ్డి అన్నారు. ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన 8వ వార్డులో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో క్రీడా పోటీలు రెండో రోజు కూడా ఉత్సాహంగా కొనసాగాయి. ఈ పోటీలను ప్రముఖ నటుడు, యాంకర్ పామెన రవి కుమార్ అలియాస్ బిత్తిరి సత్తి, పామెన కౌన్సిలర్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందేందుకు దోహదపడతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు. పోటీలలో వివిధ క్రీడా విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ రెహానా, సుకన్య, కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, డైరెక్టర్లు గాలయ్య, సుజాత, రఘునాథ్ రెడ్డి, నరసింహ గౌడ్, మహేందర్ రెడ్డి, నిరంజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో డివిజన్‌లోని పలు సమస్యలను

- అధికారుల దృష్టికి తీసుకెళ్లిన
- కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, మార్చి 09 (జనంసాక్షి):** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో హయత్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి కార్పొరేటర్లతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, పలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. కుమ్మరి కుంట చెరువు సమస్య హయత్ నగర్‌లో ఉన్న కుమ్మరి కుంట చెరువు పూర్తిగా గుర్రపుడెక్కతో నిండి ఉండటంతో తీవ్ర దుర్వాసన వస్తోందని, విపరీతంగా దోమలు పెరిగి పరిసర ప్రాంతాల కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున వెంటనే చెరువును శుభ్రపరచి దోమల నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఇంజాపూర్ రోడ్, జైస్వాల్ ఫర్నిచర్ దెబ్బతిన్న రోడ్డు హయత్ నగర్ నుండి ఇంజాపూర్ వెళ్లే మార్గంలో జైస్వాల్ ఫర్నిచర్ సమీపంలో గత వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్డు ఇప్పటివరకు మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ రహదారి విజయవాడ జాతీయ రహదారి, నాగార్జున సాగర్ జాతీయ రహదారిని కలిపే ఏకైక మార్గం కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే బీటీ రోడ్డు మరమ్మతులు చెయ్యాలని, అధికారులను కోరారు. పార్క్ స్థలాల ఆక్రమణలు హయత్ నగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఉన్న పార్కు స్థలాలకు సరైన రక్షణ లేకపోవడంతో కొంతమంది వ్యక్తులు ఆక్రమణలకు పాల్పడుతున్నారని తెలిపారు. అందువల్ల ఆ పార్క్ స్థలాలకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని అధికారులను కోరారు. పారిశుధ్య సమస్యలు హయత్ నగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో పారిశుధ్య పరిస్థితులు సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెత్తను సమయానికి తొలగించడం, కాలనీలలో శుభ్రత చర్యలను మరింత మెరుగుపరచాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం లోని బిజెపి తాజా మాజీ కార్పొరేటర్లు రాధా ధీరజ్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, పవన్, రంగ నరసింహ గుప్తా, ప్రేమ మహేశ్వర్ రెడ్డి, చింతల అరుణా సురేందర్ యాదవ్, నాయకులు, పాల్గొన్నారు.

## సామాజిక ఐక్యత, మత సామరస్యమే తెలంగాణ సంస్కృతికి ప్రతీక

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**ఫరూఖ్ నగర్ (జనంసాక్షి):** షాద్ నగర్ పట్టణంలో ఈడెన్ ప్లాజా యాజమాన్యం ఘనంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక ఐక్యత, మత సామరస్యమే తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్న ఆయన, అన్ని వర్గాల ప్రజలతో కలిసి పండుగలు జరుపుకోవడం సమాజంలో సోదరభావాన్ని మరింత బలపరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, జామీ, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పార్టీ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు గౌస్ జానీ, అద్దు, గోపాల్, సర్పంచ్ గీత వీరేశం గుప్తా తదితరులు, పలువురు స్థానిక నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యం



**శేరిలింగంపల్లి, మార్చి 09 (జనంసాక్షి) :** సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాలలో రాణించి ప్రతి చోటా పురుషులతో సమానంగా గౌరవాన్ని అందుకోగలిగినప్పుడే ఆ సమాజం నిర్మాణాత్మక పురోభివృద్ధిని సాధిస్తుందని బిజెపి సీనియర్ నేత మేఘారాణి పేర్కొన్నారు. ఈ మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నగరంలోని ప్రసాద్ ఐమాక్స్ థియేటర్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ట్రిబికా లైట్స్ అధినేత జ్యోతి అగర్వాల్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి దీపాలి సింగ్ తదితరులతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ది కేరళ స్టోరీ 2' అనే చిత్ర ప్రదర్శనను ఉచితంగా చేపట్టి మహిళలను భారీ సంఖ్యలో సమీకరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆకాశంలో సగం, సమాజంలో సగం, చివరకు పురుషుడిలో సగం అని ఆయా వేదికలపై గొప్పగా అభివర్ణించే మేధావిలోకం ప్రస్తుత సభ్య సమాజంలో మహిళలపై జరుగుతున్న దాష్టీకాలను కల్లప్పగించి చూస్తుండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎవరు అవునన్నా కాదన్నా మహిళ లేని సమాజం మనుగడలో ఉండదని, సృష్టికి ప్రతి రూపాన్ని అందించగలిగిన మహిళ ఓ శక్తి స్వరూపమని, ఆమెను గౌరవంగా కాపాడుకోగలిగినన్ని రోజులు మాత్రమే మనిషి మనుగడ ముందుకు సాగుతుందన్నారు. మహిళలంటే అబలకాదు ఓ మహా ప్రపంచం అని, ఇంటినుండి అంతరిక్షం వరకు చేరుకోగల శక్తి ఉందన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తూ కుటుంబానికి, దేశానికి మంచి పేరు తెస్తూ పురుషులకు ధీటుగా ఎదుగుతున్నారని అన్నారు. మహిళలకు ఎంతో ఓర్పు సహనం ఉంటుందని, దానికి తగ్గట్టుగా ఎంతో విజ్ఞానం కూడా ఉంటుందని తెలియజేశారు. ప్రతి మహిళ విద్యలో ఉన్నతస్థానం సంపాదించుకొని మంచి ఆరోగ్యంతో అత్యున్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు హిమాన్షి మిట్టల్, తానియా అగర్వాల్, గీత, ఇతర మహిళ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎజెండా అంశాలపై పునరాలోచించాలి

### ఎజెండా అంశాలపై అభ్యంతరం తెలుపుతూ వినతి పత్రం ఎడవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఇర్షాద్



**తాండూరు(జనంసాక్షి):** మున్సిపల్ ఎజెండా అంశా లపై పునరాలోచించాలని ఎడవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఇర్షాద్ పేర్కొన్నారు. సోమవారం తాండూర్ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 12 మంది కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్ దీప నర్సింలు ఆధ్వర్యంలో తాండూర్ మున్సి పల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ లకు ఎజెండా అం శాలపై అభ్యంతరం తెలుపుతూ నేతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఏడో వాడు కౌన్సిలర్ ఇర్షాద్ మాట్లాడుతూ సమావేశానికి సంబంధించిన ఎజెండాలో మొత్తం 11 అంశా ఓలు ఉండగా, అందులో ఎజెండా అంశం నెంబర్ 6 , ఎజెండా అంశం నెంబర్ 10 విషయాలపై మా అభ్యంతరాలను తెలియజేస్తూ అధికారికంగా నోటీసు సమర్పిం చామన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఆ అంశాలపై సరైన చర్చ జరగాలని , తగిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

## భారత్ కనెక్ట్‌లో ఈ చలాన్ చెల్లింపులకు పెరిగిన ఆదరణ

**ఖైరతాబాద్, (జనంసాక్షి) :** నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)కి చెందిన పూర్తి అనుబంధ సంస్థ ఎన్‌పీసీఐ భారత్ బిల్‌పే లిమిటెడ్(ఎన్‌బీబీఎల్) తమ భారత్ కనెక్ట్ ప్లాట్‌ఫా మ్‌లో ప్రవేశపెట్టిన ఈ చలాన్ సేవకు మంచి స్పందన లభిస్తున్నట్లు ఎన్‌బీబీఎల్(ఎన్ బీబీఎల్) ప్రతినిధి నూపూర్ చతుర్వేది సోమ వారం నగరం లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 2025 అక్టోబర్‌లో ప్రారం భమైనప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ ట్రాఫిక్ పోలీస్ విభాగంలో 4.5 లక్షలకు పైగా ఈ చలాన్ లావాదే వీలు నమోద య్యాయన్నారు. తెలంగాణ ట్రాఫిక్ పోలీస్ పరిధిలో 1.3 లక్షలకు పైగా లావాదేవీలు నమోదయ్యా యని,ఈ సేవకు ఆదరణ మరింత పెరుగు తోందన్నారు. ఫిబ్రవరి నెలలోనే ఆంధ్రప్ర దేశ్‌లో ఏకంగా రూ. 1,02,096 లావాదేవీలు, తెలంగాణలో రూ. 22 ,882 లావాదేవీలు నమోదు అ య్యాయన్నారు. భారత్ కనెక్ట్ ద్వారా ట్రాఫిక్ ఉల్లం ఘనలకు సంబంధించిన జరిమానాలను సులభంగా గుర్తించి డిజిటల్‌గా చెల్లించే సౌకర్యం అందుబా టులోకి రావడంతో ఈ వృద్ధి కనిపిస్తోందని, దీనిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు హైదరాబాద్‌లో డ్రోన్ ప్రచారం కూడా నిర్వహించారన్నారు. ప్రధాన ట్రాఫిక్ కూడళ్ల వద్ద ఇంటరాక్టివ్ స్క్రీన్‌లను డ్రోన్‌ల ద్వారా ప్రదర్శిస్తూ ఈ చలాన్ సేవపై ప్రచారం చేశా రని, భారత్ కనెక్ట్‌లో ఈ చలాన్ కేటగిరీ గురించి ఈ నగరవ్యాప్త ప్రచార కార్యక్రమం మరింతగా అవగా హన పెంచిందన్నారు.

## యాలాల కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**నల్ల బ్యాడ్జిలతో నిరసన**



**యాలాల (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని భోజన విరామ సమయంలో కెజిబివి యాలాల ఉపాధ్యా యులు నల్ల బ్యాడ్జిలతో స్కూల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో మండల ఎస్.ఓ మంగమ్మ కేజీబీవీ యు ఆర్ ఎస్ సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయి. రెండు దశాబ్దా లుగా వేతనాలు అరకొరగానే ఉన్నాయి. వీరికి కనీస మూలవేతనాన్ని చెల్లిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మేడిపల్లి,పీర్జాదిగూడ డివిజన్లకు జీరో బిల్ ఉచిత మంచినీరు ఇవ్వాలి

**వాటర్ వర్క్స్ మేనేజర్‌కు బీజేపీ వినతి**



**బోడుప్పల్ (జనంసాక్షి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో ప్రజలకు జీరో బిల్ విధానంలో ఉచిత మంచినీరు అందించాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ మేడిపల్లి డివిజన్ మేనేజర్ శివారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పవన్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మేడిపల్లి, పీర్జాదిగూడ, పర్వతాపూర్ ప్రాంతాలను ఇటీవల మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసిన నేపథ్యంలో గ్రేటర్ పరిధిలో ఇతర ప్రాంతాలకు అందిస్తున్నట్లే ఈ ప్రాంత ప్రజలకు కూడా జీరో బిల్ విధానంలో ఉచిత మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు. అత్యధికంగా పన్నులు చెల్లించే ప్రాంతాల్లో మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లు ముందంజలో ఉన్నాయని, అయినప్పటికీ ప్రజలకు తాగునీటి సౌకర్యాలు సరైన విధంగా అందకపోవడం బాధాకరమని అన్నారు. అలాగే వాటర్ బిల్ పేరిట డమ్మీ కనెక్షన్లు ఇచ్చి తాగునీరు అందకపోయినా సంవత్సరాలుగా అధిక బిల్లులు వేస్తూ ప్రజలపై భారం మోపడం సరికాదని, వెంటనే పాత బకాయిలను రద్దు చేయాలని కోరారు. బీజేపీ జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, మేడిపల్లి క్రాంతి కాలనీతో పాటు కొన్ని కాలనీల్లో తాగునీటి పైప్ లైన్లలో డ్రైనేజ్ నీరు కలుస్తోందని పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే కొత్త పైప్ లైన్లు వేసి శుద్ధమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గీతారామ్, డివిజన్ జనరల్ సెక్రటరీలు స్వరూప్ చంద్ర, బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుధాకర్ చారి, మల్లారెడ్డి, సెక్రటరీలు స్వప్న, శ్రీకాంత్ రెడ్డి, సంతోష్, సుభాష్ రెడ్డి, నరేష్, ఉగ్రసేన రెడ్డి, మచ్చేందర్, బీజేవైఎం నాయకులు సాయి స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామాలలో ప్రారంభం




**జిల్లేడు చౌదరిగూడా (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన గ్రామాలలో ప్రారంభమైంది ఇందులో భాగంగా జిల్లేడు చౌదరి గూడ మండల అధికారి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభించారు. తుంపల్లి, ముష్టిపల్లి జాకారం, గుంజలపాడు, గ్రామ పంచాయతీలో ప్రారంభించారు. ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలను మండల అధికారి తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ భవనాలకు పెయింటింగ్ వేసుకోవాలని, భవనాలకు 99 రోజుల ప్రణాళిక లోగో వేయాలని గ్రామ సర్పంచ్ లకు తెలపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంపల్లి సర్పంచ్ రాంచేంద్రాయ, జాకారం సర్పంచ్ చంద్రశేఖర్. గుంజలపాడు సర్పంచ్. సంబంధిత గ్రామ కార్యదర్శులు స్థానికులు పాల్గొన్నారు.

# ఎండాకాలంలో మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం తగదు

**లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్**



**యాచారం, మార్చి 09 (జనంసాక్షి):** ఎండాకాలంలో మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనాన్ని, నర్సరీ, డంపింగ్ యార్డ్ ను సర్పంచ్ మస్కు అనిత శరణం, ఎంపీడీవో రాధా రాణితో కలసి పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. పిచ్చి మొక్కలు మొక్కల పెంపకానికి అవరోధంగా ఉంటున్నాయని మొక్కలు మరింత ఏపుగా, పుష్టిగా పెరిగేలా పిచ్చి మొక్కల్ని తొలగించాలని సూచించారు. డంపింగ్ యార్డ్ లోని చెత్తను ఎప్పటికప్పుడు డి కంపోజ్ చేయాలని దీనివలన చెత్త ఎరువుగా మారడంతో కాలుష్యాన్ని నియంత్రిస్తుందని చెప్పారు. 99 రోజుల ప్రణాళికలో నిర్దేశించిన ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# సమాజ ప్రతిబింబమే సాహిత్యం

**కళాశాల ప్రిన్సిపల్ డా సురేష్ బాబు**



**హయత్ నగర్, మార్చి 09 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో "తెలుగులో కవిత్వోద్యమాలు "అనే అంశంపై సర్టిఫికెట్ కోర్సును కళాశాల ప్రిన్సిపల్ డా సురేష్ బాబు అధ్యక్షత న లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడు తూ సమాజ ప్రతిబింబమే సాహిత్యం కావున దేశ, కాల పరిస్థితులకు అనుగుణంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలలో మార్పులు చోటు చేసుకుంటాయి అని తెలిపారు. వీటినే సాహిత్యం అనేక ప్రక్రియలలో రికార్డు చేసి ప్రజలను నిరంతరం చైతన్య పరుస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఇందిర, తెలుగు విభాగాధిపతి డా.బి.నరసింహ, అధ్యాపకులు డా.వెంకటలక్ష్మి, యాదయ్య ,మల్లేశం, డా.విజయలక్ష్మి, డా. అపర్ణ చతుర్వేది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ పట్టణంగా మార్చుదాం

**13అంశాలకు ఆమోదం**




**తాండూరు (జనంసాక్షి):** తాండూర్ మున్సిపల్ తొలి సమావేశంలో 13 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో చైర్పర్సన్ పట్లోళ్ల నీరజ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. తాండూర్ పట్టణ సుందరీకరణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ ( అర్బన్ )2.0 కింద వాల్ పెయింటింగ్, అవేర్నెస్ ప్రోగ్రాం వంటి పనులు చేపట్టడానికి గాను రూ. 8 లక్షల70,585 లను కేటాయించారు. రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారించేందుకు 11 పనుల కింద రూ 55 లక్షలను కేటాయించారు. జెసిబి మరమ్మత్తులు మరియు విడిభాగాల సేకరణ కోసం రూ. 4 లక్షల 86 వేలు, రూ 3 లక్షలు వీధిదీపాలం మరమ్మతు కోసం హైడ్రాలిక్ క్రేన్ సాయము, ఇతర పనుల కోసం చెల్లింపులు చేసేందుకు కౌన్సిల్ తీర్మానించారు. పారిశుధ్య నిర్వహణ వాహనాలను, ఇతర సామాగ్రిని బహిరంగ వేలం నిర్వహించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. టెండర్ ప్రక్రియ ద్వారా వెహికల్ మౌంటెడ్ హైడ్రాలిక క్రేన్ కొనుగోలు కోసం అంచనారూ. 55 లక్షలు సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు.

**ఆదర్శ పట్టణంగా మార్చుదాం:** తాండూర్ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా మార్చుదామని ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి అన్నారు. కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పట్టణాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి పరుస్తామని ఆయన వివరించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన కోసం అవసరమైన నిధులు కేటాయిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి,డి. ఈ. ఈ ఎస్. మణిపాల్, ఏఈలు కాజా హుస్సేన్, ఉదయ్ కుమార్, లు పాల్గొన్నారు.

# తాండూర్‌లో జిల్లా స్థాయితైక్వాండో

**స్థాయి సెలెక్షన్స్.**

**తైక్వాండో మాస్టర్ మనోహర్.**



**తాండూరు (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా తాండూర్ లో తైక్వాండో జిల్లా స్థాయి సెలెక్షన్స్ శివం హై స్కూల్ ఆవరణలో నిర్వ హించారు. ఈ పోటీలలో 100మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కొరిగిలో సెలెక్ట్ ఐన వారికి మార్చ్ 28, 29వ తేదీలలో హైద్రాబాద్ లో రాష్ట్ర స్థాయి తైక్వోండో టోర్నమెంట్ పోటీలలో పాల్గొననున్నట్లు వికారాబాద్ జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి మాస్టర్ మనోహర్ తెలిపారు. పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మాస్టర్ కుషల్ చేతుల మీదుగా సర్టిఫికెట్, మెడల్ మెమోంటోస్ అందజేశారు. కార్యక్రమంలో తై క్వాండో క్రీడాకారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు పంపిణీ

**ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుంది : కలెక్టర్ మను చౌదరి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఆర్థికంగా ఎదగాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. సోమవారం అల్వాల్‌లోని సఖీ సెంటర్‌లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దివ్యాంగులకు 56 ట్రైసైకిళ్లు, 14 వీల్‌చైర్లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ ఓం ప్రకాష్, అల్వాల్ తహసీల్దార్ రాములు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారి శారద తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు శారీరక ఇబ్బందులు ఉన్నప్పటికీ మానసిక ధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. లక్ష్యాన్ని చేరుకునే దిశగా కృషి చేస్తే దివ్యాంగత్వం అడ్డంకి కాదని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు అవసరమైన మార్గనిర్దేశం, సహాయ సహకారాలను అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. సొంతంగా వ్యాపారం ప్రారంభించడం, స్టార్టప్‌లు ఏర్పాటు చేయడం, చిన్న దుకాణాలు ప్రారంభించడానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే దివ్యాంగుల పిల్లల విద్యాభ్యాసం, కెరీర్ కౌన్సెలింగ్, నైపుణ్యాభివృద్ధి శిక్షణల కోసం కూడా అవ సరమైన మార్గనిర్దేశం, ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఈ విడతలో ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు అందని వారికి తదుపరి దశలో తప్పకుండా అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లను పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ సఖీ సెంటర్‌ను పరిశీలించి అక్కడి సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమి నేడు గ్రామంలో జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థులకు పదవ తరగతి విద్యార్థులకు సోమవారం రోజున పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా హెచ్ఎం మారోజు సుధాకర్ సార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని అదేవిధంగా పాఠశాలకు ఉపాధ్యాయులకు గ్రామానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ప్రతి సంవత్సరం లాగా ఈసారి కూడా 100% రిజల్ట్ తీసుకురావాలని కోరారు నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు మన పాఠశాలకు దాత అయినటువంటి బజారు బిక్షపతి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య,రాజేందర్, బాలశౌరి, శ్రీలత, శమ బేగం, సుజాత ,బాలమని, వరలక్ష్మి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మిక మహిళలకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ



**సికింద్రాబాద్ (జనంసాక్షి):**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కంటోన్మెంట్ పరిధిలోని బోయినపల్లి భావన కాలనీలో మహిళా పారిశుద్ధ కార్మికులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. జేసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ముఖ్యఅతిథిగా హాజరై బోర్డు పరిధిలో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ కార్మికులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మహిళల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు అవసరమన్నారు. బోర్డులో పనిచేస్తున్న మహిళా కార్మికులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేసీఐ జోనల్ డైరెక్టర్ జేఎంఎఫ్ సంకిత్ జైన్, ఛైర్పర్సన్ ధనిష్ట భట్, కియా మహేశ్వరి, మెహుల్ జైన్, స్థానిక వార్డు అధ్యక్షుడు ప్రతీక్ జైన్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి నెలకు సంబంధించి జీతం అందకపోవడంతో ఉపాధ్యాయుల ఆందోళన



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఉపాధ్యా యులకు జీతాలు అందకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పై అధికారులను జీతాల విషయమై అడగగా స్థానిక ప్రధా నోపా ధ్యాయులు, ఎంఈవో తప్పిదం వల్లనే అధికారులు తెలిపినట్లు ఉపాధ్యా యులు వాపోయారు.మూడు నెలల నుండి డిక్లరేషన్ ఇవ్వాల్సిందిగా పై అధికారులు కోరినప్పటికీ ఎంఈవో నిర్లక్ష్యం వల్ల తాము నష్టపోయామని తమ గోడును వెల్లబోసుకున్నారు. ఇప్పటికైనా అధికారంలో స్పందించి ఫిబ్రవరి నెల జీతాలు చెల్లించాలని కోరారు.

# బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం

**మల్కాజ్గిరి ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లాలో బాలికల ఆరోగ్య రక్షణకు కీలకమైన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని ఆదివారం మల్కాజ్గిరి ఏరియా ఆసుపత్రిలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికలలో గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుందని తెలిపారు. 14 సంవత్సరాల బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను వేయించుకోవాలని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పిల్లలను సమీప ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి టీకా చేయించాలని కోరారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి మాట్లాడుతూ హెచ్‌పీవీ టీకా కార్యక్రమం డీఎంఈ, టీవీవీపీ ఆధ్వర్యంలోని వైద్య సంస్థల్లో మాత్రమే నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రతి పని దినంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు టీకా అందుబాటులో ఉంటుందని చెప్పారు.జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. వి. కౌశిక్ వివరాల ప్రకారం తొలి రోజున మొత్తం 72 మంది బాలికలకు టీకా ఇవ్వబడింది. అందులో జీజీహెచ్ కుత్బుల్లాపూర్ / ఏరియా ఆసుపత్రి మల్కాజ్గిరి వద్ద 42 మంది, సీహెచ్‌సీ మెడ్చల్ వద్ద 20 మంది, సీహెచ్‌సీ ఘట్‌కేసర్ వద్ద 10 మంది బాలికలు టీకా పొందారు.ఈ టీకా సేవలు జీజీహెచ్ కుత్బుల్లాపూర్ / ఏరియా ఆసుపత్రి మల్కాజ్గిరి, సీహెచ్‌సీ మెడ్చల్, సీహెచ్‌సీ ఘట్‌కేసర్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. 07-03-2011 నుండి 08-03-2012 మధ్య జన్మించిన 14 సంవత్సరాల బాలికలు మాత్రమే ఈ కార్యక్రమానికి అర్హులని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ (మల్కాజ్గిరి డివిజన్) డా. ఎం. లావణ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వి. కౌశిక్, జీజీహెచ్ కుత్బుల్లాపూర్ సూపరింటెండెంట్ డా. జి. రాధ, సీఎస్ఆర్ఎంఓ డా. సాయి శోభ, డిసిఎస్ఆర్ఎంఓ డా. పల్లవి, ప్రొఫెసర్ డా. రాధ కిషన్, డీసీహెచ్ఎస్ డా. సునీత, సీహెచ్‌సీ షామీర్‌పేట్ సూపరింటెండెంట్ డా. శివ కిరణ్, పిహెచ్‌సీ మల్కాజ్గిరి మెడికల్ ఆఫీసర్లు డా. సుష్మ, డా.మధురి, యూపిహెచ్‌సీ ఏకలవ్యనగర్ మెడికల్ ఆఫీసర్ డా.రాధ , పాల్గొన్నారు.అలాగే ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్‌లు తమ పరిధిలో ఉన్న అర్హులైన బాలికలను గుర్తించి సమీప టీకా కేంద్రాలకు తీసుకురావాలని ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు.



## అంతకుడికి జీవిత ఖైదు



**షాబాద్, (జనంసాక్షి) :** భార్యను గొంతు నలిపి హత్య చేసిన అంతకుడికి సోమవారం జీవిత ఖైదు విధించిన చేవెళ్ల న్యాయస్థానం. షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన సమాచారం మేరకు... షాబాద్ మండల కేంద్రంలోని టిఆర్ఎస్ కాలనీలో నివాసముండే వడ్డే రమేష్ (30) భార్యను 12/07/2021 రోజున గొడవపడి గొం తు నలిపి హత్య చేసిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు కాగా సోమవారం చేవెళ్ల న్యాయస్థానం వడ్డె రమేష్ కు జీవిత ఖైదు, ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ దీపారాణి, కోర్టు కానిస్టేబుల్స్ అనీఫ్, ప్రభాకర్‌ను చేవెళ్ల డిసిపి అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు బోసిన చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి

**శామీర్ పేట, (జనంసాక్షి):** అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు లభిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి తెలిపారు. శామీర్ పేట మండలం అలియాబాద్ మున్సిపల్‌లో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణముకు ముగ్గుపోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్, కౌన్సిలర్లు గాదె వెంకటేష్, గుదే వెంకటేష్, సుధాకర్ రెడ్డి, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజినీర్ కమలాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటం

- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- రణరంగంగా మారిన ఎల్బీనగర్
- సిపిఐ(ఎం) నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు






**హయత్ నగర్, మార్చి 09 (జనంసాక్షి):** ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే సిఎం రేవంత్ రెడ్డిని కూడా కేసిఆర్ మాదిరిగా ఇంటికి పంపిస్తామని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హెచ్చరించారు. ఎల్బీనగర్ సిపిఎం సర్కిల్ కమిటీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు కోసం ఎల్బీనగర్ నుంచి ప్రజా భవన్ వరకు పాదయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎల్బీనగర్ సిపిఎం సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రమోహన్ లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వమని మాజీ సిఎం కేసిఆర్ ను అధికారంలో ఉండగా అడిగితే అరెస్టు లు చేయడం జరిగిందని అన్నారు. ఈ కారణంగానే నాటి సిఎం కేసిఆర్ ను కమ్యూనిస్టులు ఇంటికే పరిమితం చేశారు వారు అభిప్రాయపడ్డారు. నాటి కమ్యూనిస్టు పోరాటాలకు నేటి సిఎం రేవంత్ రెడ్డి పలుమార్లు మద్దతు తెలిపిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి, నేడు ఆరు గ్యారంటీ పథకాలు అడిగితే అరెస్టు లు చేస్తున్నారు అని వారు మండిపడ్డారు. ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా అమ్ముతున్న సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పేదల పక్షాన ఇచ్చిన హామీలను మరిచిపోయారా? అని వారు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కేసిఆర్ కార్పొరేట్లకు ధారాదత్తం చేసిన ప్రభుత్వ భూములను తిరిగి పేదలకు పంపిణీ చేస్తానని చెప్పిన విషయం వాస్తవం కాదా? అని వారు ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం కనీసం డబుల్ బెడ్ రూమ్ లు అయిన నిర్మించింది, అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద మధ్యతరగతి ఇళ్లను కూల్చడమే ప్రభుత్వ లక్ష్యంగా మారిందని వారు అన్నారు. కేసీఆర్ నిర్మించి ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా అర్హులైన పేదలు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని నేటికీ ఇందిరమ్మ ఇళ్ల పై విచారణ లేదని వారు వివరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు పలువురు సిపిఐ (ఎం) నాయకులను అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఎల్బీనగర్ చౌరస్తా నుంచి ప్రజా భవన్ వరకు కొనసాగుతున్న పాదయాత్రను పోలీసులు దౌర్జన్యంగా అడ్డుకున్నారని వారు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పేదలకు కమ్యూనిస్టులు పంచిపెట్టిన ప్రభుత్వ భూములను తెలంగాణ ప్రభుత్వం దర్జాగా అమ్ముకుంటుందని వారు విమర్శించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న మహిళలపై కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**రణరంగంగా మారిన ఎల్బీనగర్ చౌరస్తా:** సిపిఐ(ఎం) తలపెట్టిన పాదయాత్రను పోలీసులు అనుమతి లేదని అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు పార్టీ నేతలను అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించగా పార్టీ శ్రేణులు ముఖ్యంగా మహిళలు పోలీసులను అడ్డుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రమోహన్ తదితరులను పోలీసులు బలవంతంగా అదుపులో తీసుకోవడంతో చౌరస్తాలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. శాంతియుతంగా పాదయాత్ర చేస్తామని ఎటువంటి ఆందోళనలకు దిగమని రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పోలీసులకు ఎంత సర్ది చెప్పిన పోలీసులు వినిపించుకోలేదు. అదుపులోకి తీసుకున్న పార్టీ నాయకులను పోలీసులు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు ఎల్బీనగర్ చౌరస్తా నుంచి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని పోలీస్ స్టేషన్ ముందు మహిళలు పెద్ద సంఖ్యలో బైఠాయించారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య, ఎల్బీనగర్ ఇన్స్ పెక్టర్ వినోద్ కుమార్ లు సిపిఎం నేతలతో చర్చలు జరిపారు. పాదయాత్రకు అనుమతి లేని కారణంగానే శాంతి భద్రతలు కారణంగా పాదయాత్రను అడ్డుకున్నామని ఏసిపి, ఇన్స్ పెక్టర్ లు సిపిఎం నేతలకు వివరించారు. అరెస్టులు, జైళ్లు కమ్యూనిస్టులకు కొత్త కాదని, ఇళ్లు, ఇళ్ల స్థలాలు వచ్చే వరకు పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. దాదాపు 700 మంది సాగర్ రింగ్ రోడ్డు నుండి ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరహరి, గణేష్ గౌడ్, రామస్వామి, బి కాశయ్య, ఏం రాధమ్మ, లక్ష్మణ్, గంగమ్మ, పద్మ, అంజి రాథోడ్, ముత్యం, రేణుక, వెంకటమ్మ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే టికెట్ నిర్ధారణ (కన్ఫర్మేషన్) లో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక కోటా కల్పించాలి

**రైల్వే శాఖ మంత్రికి కాలపురెడ్డి సాయిబాబా లేఖ**

**ముషీరాబాద్, (జనంసాక్షి):** రైల్వే టికెట్ నిర్ధారణ (కన్ఫర్మేషన్) విషయం లో గర్భిణీ స్త్రీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక కోటా కల్పించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి కు విభాగీయ రైల్వే వినియోగదారుల సలహా కమిటీ సభ్యులు కాలపురెడ్డి సాయిబాబా లేఖ రాశారు. తరుచుగా దక్షిణ మధ్య రైల్వే జోన్ నందు రోజు వారిగా లక్షలాది మంది ప్రయాణికులు వాళ్ళ అత్యవసరాల కోసం అత్యవసరముగా ప్రయాణిస్తున్నారనీ, అందులో వృద్దులకు, వైకల్యం ఉన్న వ్యక్తులకు, మహిళలకు, ఉద్యోగుల కార్డు ఉన్న వారి కోసం, ప్రీమియం, తత్కాల్ అని ప్రత్యేక కోటా సౌకర్యం ఉందని, కాని గర్భిణీ స్త్రీలు రిజర్వేషన్ టికెట్ నిర్ధారణ (కన్ఫర్మేషన్) కాకపోవడం వల్ల జనరల్ బోగి లలో ప్రయాణించడానికి అష్టకష్టాలు పడుతున్నారనీ తెలిపారు. రైల్వే టికెట్ బుక్ చేసినప్పుడు వారి మెడికల్ సర్టిఫికేట్ ను గమనించి వారికి ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారి టికెట్ కన్ఫర్మేషన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పాటుగానే ప్రయాణికుల వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా క్యాటరింగ్ , ఆహార పదార్థాల నాణ్యత విక్రేతల నుండి లభించడం లేదని, అధిక ధరలు – స్టేషన్లలో ఆహారం అందుబాటులో లేవన్నారు. సాంకేతిక ఉ మౌలిక సదుపాయాల సమస్యలు ఫ్యాన్లు, లైట్లు లేదా ఛార్జింగ్ పాయింట్లు పనిచేయకపోవడం వాష్‌రూమ్ లలో నీటి కొరత ఏర్పడుతుందన్నారు. సరైన సమాచారం లేకపోవడంతో ప్లాట్ ఫామ్ లలో ఆకస్మిక మార్పులు – గందరగోళం ఏర్పడుతుందన్నారు. రైళ్ల ఆలస్యం లేదా రూట్ మార్పుల గురించి సరైన ప్రకటనలు లేవనీ, చివరి నిమిషంలో రైలు రద్దు చేయడం వాళ్ళ ప్రయాణికులు అష్టకష్టాలు పడుతున్నారనీ తెలిపారు. టిక్కెట్ల కొనుగోలు సమస్యలు ధృవీకరించబడిన టిక్కెట్లను పొందడంలో ఇబ్బంది. ఏజెంట్‌లు ద్వారా అధిక ఛార్జీలు – ఆ సమయానికి తత్కాల్ టికెట్ అందుబాటులో లేకపోవడం వంటివి ఎదురవుతున్నాయన్నారు. మురికి కోచ్‌లు, టాయిలెట్‌లు, ప్లాట్‌ఫారమ్‌లు అపరిశుభ్రంగా ఉంటు



న్నాయని, అపరిశుభ్రమైన ఆహారం, నీటి నాణ్యత లేకుండా పోతుందన్నారు. అంతేకాకుండా జనరల్ కంపార్ట్‌మెంట్ లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్ లలో ప్రయాణించడం సమస్యగా మారుతుందన్నారు. సామాను, వ్యక్తిగత వస్తువుల దొంగతనం. భద్రతా సమస్యలు, సహ ప్రయాణీకులు లేదా అనధికార విక్రేతల వేధింపులు లేదా దుర్వినియోగం. దూర ప్రాంతాలలో ఆర్పిఎఫ్ (రైల్వే రక్షణ దళం) ఉనికి లేకపోవడం వంటి విషయాలను రైల్వే మంత్రి కి లేఖ ద్వారా తెలియజేశారు.

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అమూల్య మైనది :చైర్మన్ జామ్ రవి



**శామీర్ పేట, (జనంసాక్షి):** సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైందని మున్సిపల్ చైర్మన్ జామ్ రవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మహిళా దినోత్సవ వేడుకలను కౌన్సిలర్ నీరజ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్య మైందని, కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. మహిళల సేవలను గౌరవిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పవన్ కుమార్, కౌన్సిలర్లు దోసకాయల లత, పెద్దిరెడ్డి శ్రీలత, రాజీగాళ్ల లత, మేడబోయిన మౌనిక, కొంపల్లి మాధవి, జంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్, మునిసిపల్ మేనేజర్ ఉష, ఆర్వో హర్షద్, ఆర్ఐలు రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, సానిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, డి ఈఈ స్ఫూర్తి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడుతారో అక్కడ దేవతలు ఉంటారు

**ఘనంగా మహిళా దినోత్సవం**



**ధారూర్ (జనంసాక్షి):** మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం ఆదివారం ఉన్న నేపథ్యంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు పెద్దొళ్ళ పాండురంగా రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులందరితో పాటుగా అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ ను పాఠశాలలో పనిచేస్తున్న మద్యాహ్న భోజన కార్మికులను,పారిశుధ్య కార్మికులను , గ్రామంలో విద్యారంగ ఉన్న అంగన్వాడీ టీచర్స్ ను శాలువ,పూలమాలలతో పాటుగా మెమొంటోలను ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న మొరంగపల్లి అశోక్ మాట్లాడుతూ...మహిళా ఉపాధ్యాయులను,మహిళల గురించి యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవాత అనే సంస్కృత శ్లోకంతో ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడుతారో అక్కడ దేవతలు కొలువుంటారని స్త్రీ మూర్తి పట్ల వారికున్న అభిమానాన్ని తెలియపరిచారు.ఏ దేశంలో అయితే స్త్రీలు పూజించబడుతారో అక్కడ సకల సంపదలు వెల్లివిరుస్తాయని మహిళా మణులు పట్ల వారికున్న గౌరవాన్ని తెలిపారు.మహిళా ఉపాధ్యాయురాలు సరిత మాట్లాడుతూ... స్త్రీ లేకుంటే గమనం లేదు,గమ్యం లేదు, అసలు ఈ సృష్టే లేదని కొనియాడారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదమ్మ, అరుణ,శాంతమ్మ,సరిత, అరుణ.అంగన్వాడీ టీచర్స్ చంద్రకళ,భాగ్యమ్మ, జగదీశ్వరమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఘటనలో అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలి

**మంతెన మధు**



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** ఖమ్మం ఘటనలో అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని జాగృతి నాయకుడు మంతెన మధు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల ప్రాంతంలో బాధితులను పరామర్శించడానికి వెళ్లిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్, అలాగే కొంతమడి జాగృతి నాయకులు, నాయకు రాళ్లను అరెస్టు చేయడం దుర్మార్గమని జాగృతి నాయకుడు మంతెన మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు మధు మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ సమాజం అక్రమ అరెస్టులకు భయపడే సమాజం కాదన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి, బాధితులను పరామర్శి ంచడానికి వెళ్లిన నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచినట్లే అవుతుందని పేర్కొన్నారు. హైడ్రా చర్యల పేరుతో పేదల ఇళ్లు నేలమట్టం చేయడం అమాను షమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం దౌర్జన్య కాండలతో ప్రజలను భయపెడుతున్నదని ఆయన ఆరోపించారు. ప్రజల కోసం పోరాడే నాయకురాలిని అరెస్టు చేస్తే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.మహిళా కాని స్టేబుళ్లు లేకుండా మహిళలను అరెస్టు చేయడం సిగ్గు చేట న్నారు. ఖమ్మం ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని, పేదల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# భద్రాచల సీతారామ చంద్రుల తలంబ్రాలు బుకింగ్ పోస్టర్ ఆవిష్కరణ



**శామీర్ పేట, (జనంసాక్షి) :** భద్రాచల సీతారామ చంద్ర స్వామి వార్ల తలంబ్రాలు బుకింగ్ పోస్టర్ ను డిపో మేనేజర్ సరితా దేవి ఆవిష్కరించారు. శామీర్ పేట మండలం హకీం పేట ఆర్టీసీ డిపో వద్ద సోమవారం సీతారామ చంద్రస్వామి తలంబ్రాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ.. తలంబ్రాలు అవసరం ఉన్నవారు తాము ఏర్పాటు చేసిన రిప్రజెంటివ్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో ఎంఎఫ్ రామ్మోహన్, విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్, ఏ డి సి వెంకటేష్, సూపర్వైజర్ శంకర్, రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బాలరాజు, అనిల్, రాజగోపాల్, డిపో మార్కెటింగ్ జే ఎస్ రెడ్డి, సిబ్బంది, పాల్గొన్నారు.

# బాలింతల కోసం 'తల్లివడి' కేంద్రాల ప్రారంభం

**మహిళలు, శిశువులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించే చర్యలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో బాలింతలు తమ శిశువులకు సౌకర్యవంతంగా పాలు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన "తల్లివడి (బ్రెస్ట్‌ఫీడింగ్) కేంద్రాలు / మహిళా కియోస్క్‌లు" ప్రారంభించబడినట్లు జిల్లా మహిళా, శిశు, వికలాంగులు , వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. జిల్లాలోని మేడ్చల్ బస్ స్టాండ్, మల్కాజ్గిరి రైల్వే స్టేషన్, నాగోల్ మెట్రో స్టేషన్‌ల వద్ద ఈ తల్లివడి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రజా ప్రదేశాల్లో బాలింతలు తమ శిశువులకు గోప్యతతో, సౌకర్యవంతంగా పాలు ఇవ్వడానికి ఈ కేంద్రాలు ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ బస్ స్టాండ్ వద్ద జిల్లా అదనపు కలెక్టర్, మల్కాజ్గిరి రైల్వే స్టేషన్ వద్ద జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సంఘం సభ్యులు ఈ కేంద్రాలను ప్రారంభించారు. మహిళలు, శిశువుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మహిళా , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా బాలింతలు , చిన్నపిల్లల తల్లులకు ఎంతో ఉపయోగకరమైన సదుపాయం అందుబాటులోకి వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి, సంబంధిత అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి

**ఎంసి పల్లి చైర్మన్ జామ్ రవి**



**శామీర్ పేట, మార్చి 9 (జనంసాక్షి):** అందరి సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ జామ్ రవి తెలిపారు. సోమవారం మూడు చింతలపల్లి మున్సిపల్ 4వ వార్డులోని ఎస్సీ కాలనీలో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ సహకారంతో 12 లక్షల 88 వేల రూపాయలతో సిసి రోడ్డు వేయుటకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో మూడు చింతలపల్లి మున్సిపాలిటీని అందరి సహకారంతో అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చి దిద్దుతానని చెప్పారు. పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, కౌన్సిలర్ ర్యాకల నీరజ్ గౌడ్, పంచాయతీరాజ్ ఏఈఈ సన షాహిన్, మున్సిపాల్ డీఈఈ స్ఫూర్తి, మేనేజర్ ఉష, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్




**సికింద్రాబాద్ (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి ధృవీకరణ పత్రం అందుకుంటున్న సందర్భంగా రాష్ట్ర మంత్రులు శ్రుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, ఉప సభాపతి రాంచందర్ నాయక్ , ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య లతో పాటు శ్రీగణేష్ పాల్గొన్నారు.